




# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

గురువారం,
అక్టోబరు 9, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




### జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి
# నవీన్ యాదవ్

**అభ్యర్థిత్వాన్ని
అధికారికంగా ప్రకటించిన ఏఐసీసీ**

**సీనియర్లు పోటీపడినా
యువనేత వైపు మొగ్గిన అధిష్టానం**

**కుల, యువ ఓట్లు దక్కించుకోవచ్చనే వ్యూహం**

న్యూఢిల్లీ: జూబ్లీహిల్స్ శాసనసభ నియో జకవర్గ ఉప ఎన్నికకు కాంగ్రెస్ పార్టీ తన అభ్య ర్థిగా నవీన్‌యాదవ్ పేరును ప్రకటించింది. కొద్దిరోజులుగా అనేక ఊహాగానాలు వినిపించినా చివరకు యువ నాయకుడు నవీన్ యాద వ్ వైపే అధిష్టానం మొగ్గు చూపింది. ఆయన అభ్యర్థిత్వాన్ని ఖరారు చేస్తూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) బుధవారం రాత్రి అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. ఈ ఉప ఎన్నిక అభ్యర్థిపై గత కొద్ది రోజులుగా

(మిగతా 2వ పేజీలో)




# పంచాయితీ ఎన్నికలు ఫిక్స్..!

**నేడు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్.. రెండు విడతల్లో పరిషత్, మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు**

**తొలి విడతకు నేటి నుంచి 11వరకు నామినేషన్ల స్వీకరణ.. 15న ఉపసంహరణ.. 23న ఎన్నికలు..**

**రెండో విడతకు 13వ తేదీ నుంచి 15వరకు నామినేషన్లు.. 19న ఉపసంహరణ.. 27న ఎన్నికలు..**

**నవంబరు11న 2 విడతల ఓట్ల లెక్కింపు.. అక్టోబరు 17నుంచి నవంబరు 8వ తేదీ వరకు 3 విడతల్లో సర్పంచ్ ఎన్నికలు**

స్థానిక ఎన్నికల సమరానికి రంగం సిద్ధమైంది. బీసీ రిజర్వేషన్లపై బుధవారం హైకోర్టులో వాదోపవాదాలు జరగగా, తుది తీర్పును గురువారం మధ్యాహ్నం 2.30గంటలకు ప్రకటించే అవకాశం ఉంది. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లతో ఇప్పటికే ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించింది. గురువారం షెడ్యూల్ ప్రకారం జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనుంది. రెండు విడతల్లో మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీలకు ఎన్నికలు నిర్వహించనుంది. మరోవైపు ఎన్నికల నిర్వహణకు అధికారయంత్రాంగం ఏర్పాట్లు చేపట్టింది. ప్రభుత్వం తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. గురువారం పరిషత్ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేయనుంది. ఉమ్మడి జిల్లాలో మొత్తం 75 మండలాలు ఉన్నాయి. వీటిలో ములుగు జిల్లా మంగపేట మండలంలో ఎన్నికలపై కోర్టు స్టే ఉండటంతో అక్కడ మినహా మిగతా 74 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. తొలి విడతలో ఈ నెల 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 12వ తేదీన నామినేషన్ల పరిశీన, 15వ తేదీన నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇవ్వనున్నారు. 23న ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. అలాగే రెండో విడతలో 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. అలాగే 16వ తేదీన నామినేషన్ల పరిశీలన, 19వ తేదీన ఉపసంహరణకు గడువు ఇవ్వనున్నారు. 27 తేదీన ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇక సర్పంచ్ ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించనున్నారు. తొలి విడత 17వ తేదీ నుంచి 19వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 20వ తేదీన నామినేషన్ల పరిశీలన, 23వ తేదీన ఉపసంహరణకు గడువు ఇవ్వనున్నారు. 31న ఎన్నికలు నిర్వహించి, అదే రోజు ఓట్ల లెక్కింపు చేయనున్నారు. రెండో విడత సర్పంచ్ ఎన్నికలకు 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిచించనున్నారు. 24వ తేదీన పరిశీలన, 27వ తేదీన ఉపసంహరణకు గడువు ఇవ్వనున్నారు. నవంబరు 4వ తేదీన ఎన్నికలు నిర్వహించి,

(మిగతా 2వ పేజీలో)

# పీసీసీ చీఫ్ నివాసంలో అడ్లూరి, పొన్నం భేటీ.. సారీ చెప్పిన పొన్నం

**అడ్లూరి లక్ష్మణ్ పై పొన్నం వ్యాఖ్యల వివాదం**

**ఇరువురినీ ఇంటికి పిలిపించుకున్న మహేశ్ గౌడ్**

**పొన్నం క్షమాపణ చెప్పడంతో సమసిన వివాదం**



తెలంగాణ మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పొన్నం ప్రభాకర్ ల మధ్య నెలకొన్న వివాదం సమసిపోయింది. అడ్లూరి లక్ష్మణ్ కు పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పి వివాదానికి ముగింపు పలికారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై పార్టీ నిర్వహించిన సమావేశంలో పొన్నం ప్రభాకర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై అడ్లూరి లక్ష్మణ్ ఆగ్రహం

(మిగతా 2వ పేజీలో)




### తెలంగాణ టి-ఫైబర్‌కు
# జాతీయ గుర్తింపు

**ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్**

తెలంగాణ టి-ఫైబర్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కింది. న్యూఢిల్లీలో జరుగుతున్న ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ) 2025లో టి-ఫైబర్ పైలట్ విలేజెస్ డిజిటల్ ఇన్‌క్లూజన్ విజయానికి ప్రశంసలు పొందాయి. కేంద్ర సమాచార శాఖ మంత్రి

(మిగతా 2వ పేజీలో)



### 'అమెరికా' ఒత్తిళ్లకు తలొగ్గామని
# మీరే అన్నారు కదా?

**::: ప్రధాని మోదీ ధ్వజం**


**నవీ ముంబై: 2008 ముంబైలో జరిగిన విధ్వంసకర ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌పై యుద్ధానికి దిగాలనే ఆలోచన ఉన్నప్పటికీ, అమెరికా ఒత్తిడి వల్ల దాన్ని విరమించుకున్నామని కాంగ్రెస్ సీనియర్ నేత పి చిదంబరం ఇటీవల చేసిన వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ వ్యంగ్యాస్త్రాలు**



# స్థానిక సంస్థల్లో 90 % సీట్లు గెలుచుకుంటాం
### మహేశ్ కుమార్ గౌడ్

# ఎస్ఎల్‌బీసీ కాంట్రాక్ట్ రద్దు!

**సర్కారుకు స్టేట్ లెవల్ స్టాండింగ్ కమిటీ సిఫారసు**




హైదరాబాద్: శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) సొరంగాల నిర్మాణంపై ప్రాజెక్టు నిర్మాణ సంస్థ అయిన జయప్రకాశ్ అసోసియేట్స్ లిమిటెడ్‌తో 2005 ఆగస్టు 25న చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖలోని స్టేట్ లెవల్ స్టాండింగ్ కమిటీ (ఎస్ఎల్ఎస్‌సీ) రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఆస్తులతో పోల్చితే అప్పులు మించిపోయి దివాలా తీయడంతో జయప్రకాశ్ అసోసియేట్స్ సంస్థ వ్యాపార దివాలా పరిష్కార ప్రక్రియ (సీఐఆర్‌పీ)ను చేపడుతూ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్సీఎల్టీ) అలహాబాద్ బెంచ్ 2024 జూన్ 3న ఉత్తర్వులు జారీ చేసింది. దివాలా ప్రక్రియ కాలంలో జేపీ అసోసియేట్స్ కంపెనీ వ్యవహారాల పర్యవేక్షణకు రిజల్యూషన్ ప్రొఫెషనల్ (ఆర్పీ) అనే థర్డ్ పార్టీ ఏజెన్సీని ఎన్సీఎల్టీ నియమించింది.



# సమరానికి సై..

అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు చేయనున్నారు. మూడో విడత 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. 28వ తేదీన నామినేషన్ల పరిశీలన చేపట్టి, 31వ తేదీన ఉపసంహారణకు గడువు ఇవ్వనున్నారు. నవంబరు 8వ తేదీన ఎన్నికలు నిర్వహించి, అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు చేపట్టి, విజేతలను ప్రకటించనున్నారు. సర్పంచ్ ఎన్నికలు పూర్తయిన తరువాత ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓట్లను నవంబరు 11వ తేదీన చేపట్టనున్నారు. స్థానిక సంస్థల నోటిఫికేషన్ విడుదల కానుండటంతో గ్రామాల్లో సందడి నెలకొంది. తొలుత పరిషత్ ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూల్ ప్రకటించారు. మొత్తం ఉమ్మడి జిల్లాలో 75 మండలాల్లో 778 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. అయితే మలుగు జిల్లా మంగపేట మండలంలో స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై కోర్టులో కేసు ఉండటంతో ఇక్కడ ఎన్నికలు నిర్వహించటం లేదు. 74జడ్పీటీసీ స్థానాలకే ఈసారి ఎన్నికలు జరుగనున్నాయి. అలాగే మంగపేట మండలంలోని 14ఎంపీటీసీ స్థానాలకు కూడా ఎన్నికలు లేకపోవటంతో 764 ఎంపీటీసీ స్థానాలకే ఎన్నికలు జరుగనున్నాయి. 1,708 గ్రామపంచాతీలు ఉండగా, మంగపేట మండలంలోని 55జీపీలు పోగా, 1,653 జీపీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. కోర్టు తీర్పు వచ్చిన తరువాత మంగపేట మండలంలోని స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. సర్పంచులతో పాటు 14,786 వార్డులకు కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. సర్పంచ్ ఎన్నికల ఫలితాల అనంతరం ఉప సర్పంచులను కూడా ఎన్నిక చేయనున్నారు. మొత్తం 75 మండలాలు ఉండగా, తొలి విడతలో 37 మండలాలు, రెండో విడతలో 38మండలాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తు ప్రభుత్వం ఇటీవల జీవో విడుదల చేసింది. ఇప్పటికే ఎస్సీ, ఎస్టీలకు 27శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. వీటికి 42శాతం బీసీ రిజర్వేషన్లు కలిపితే 69శాతం రిజర్వేష్లు అవుతుంది. రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు 50శాతం మించకూడదని రెడ్డి జాగృతి నేతలు హైకోర్టును ఆశ్రయించారు. బుధవారం జాగృతి నేతలు, ప్రభుత్వం తరుపున హైకోర్టులో వాదనలు వినిపించారు. సుదీర్ఘంగా సాగిన వాదనల అనంతరం హైకోర్టు గురువారం మధ్యాహ్నానికి తీర్పు వాయిదా వేసింది. అయితే ఎన్నికల షెడ్యూల్ ప్రకారం గురువారం ఉదయం 10.30గంటలకు నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంది. దీంతో కోర్టు తీర్పు ఎలా ఉన్నప్పటికి. షెడ్యూల్ ప్రకారం ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అడుగులు వేస్తోంది. తొలి రోజే పెద్ద సంఖ్యలో నామినేషన్లు వేసేందుకు కాంగ్రెస్ నేతలు సిద్ధమవుతున్నారు. పార్టీ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులు గురువారం నామినేషన్‌లు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే బీఆర్ఎస్, బీజేపీ నేతలు మాత్రం హైకోర్టు తీర్పు వచ్చే వరకు ఎదురుచూడాలని నిర్ణయించకున్నారు.



## ‘అమెరికా’ ఒత్తిళ్లకు తలొగ్గామని మీరే అన్నారు కదా?

సంధించారు. అంతర్జాతీయ ఒత్తిళ్లకు తలొగ్గి పాకిస్తాన్‌పై యుద్ధాన్ని విరమించుకున్నది మీరు కాదా? అంటూ చిదంబరం చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి పరోక్షంగా విమర్శలు గుప్పించారు మోదీ. నవీ ముంబైలో అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి బుధవారం(అక్టోబర్ 8) హాజరైన ప్రధాని మోదీ.. కాంగ్రెస్‌పై మండిపడ్డారు. ఇక్కడ ఎవరి పేరు ప్రస్తావన తేకుండానే కాంగ్రెస్ తీరును తూర్పారబట్టారు. ‘ 2008లో దేశ వాణిజ్య రాజధాని ముంబైపై ఉగ్రవాదులు భీకర దాడికి దిగితే కాంగ్రెస్ ఏం చేసింది?. వారి బలహీనతను నిరూపించుకుంది. టెర్రరిజం ముందు మోకరిల్లింది’ ఇదే విషయాన్ని ఓ సీనియర్ కాంగ్రెస్ నాయకుడే చెప్పారు’ అంటూ విమర్శలు గుప్పించారు, ‘26/11 అనేది దేశంపై జరిగిన అత్యంత జుగుప్సాకరమైన ఉగ్రదాడి. ఈ దాడి ప్రతీ ఒక్కరికీ తెలుసు. అయినా ఆ దాడికి పాల్పడిన వారిపై ప్రతీకారం తీర్చుకోలేదు. ఆ సమయంలో హోంమంత్రిగా ఉన్న ఓ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈ విషయాన్ని చెప్పారు. మన దేశానికి మరొక దేశం యుద్ధం వద్దని హితబోధ చేయడంతో పాక్‌తో యుద్ధానికి బలగాల్ని పంపలేదంట. ఇది కదా వేరే దేశ ఒత్తిడికి లొంగడమంటే?’ అని మోదీ ప్రశ్నల వర్షం కురిపించారు. కాగా, పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా ఈ ఏడాది జూలై నెలలో చిదంబరం మాట్లాడుతూ.. 2008లో అంతటి ఉగ్రదాడి జరిగిన దానికి కారణమైన పాకిస్తాన్‌తో యుద్ధాన్ని ఎందుకు వద్దనుకున్నారో చెప్పారు. తాను హోంమంత్రిగా ఉన్న ఆ సమయంలో అమెరికా ఒత్తిడి కారణంగానే దేశంలో అంతటి విధ్వంసాన్ని ఉగ్రవాదులు సృష్టించినా పాక్‌పై యుద్ధాన్ని వద్దనుకున్నామన్నారు ఓ కాంగ్రెస్ నేత. ఇది ఇప్పుడు బీజేపీకి ఆయుధంగా మారింది. చిదంబరం చేసిన వ్యాఖ్యలను సమయం వచ్చినప్పుడల్లా బీజేపీ ఎండగడుతూనే ఉంది. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం.. పాకిస్తాన్‌కు అనుకూలంగా వ్యవహరించదనేది చిదంబరం వ్యాఖ్యలతో నిరూపితమైందని బీజేపీ విమర్శలు గుప్పిస్తోంది. తాజాగా ప్రధాని నరేంద్ర మోదీ సైతం.. మూడు నెలల క్రితం చిదంబరం వ్యాఖ్యలను లేవనెత్తుతూ కాంగ్రెస్ వైఖరిపై ధ్వజమెత్తారు.

## పీసీసీ చీఫ్ నివాసంలో అడ్లూరి, పొన్నం భేటీ.. సారీ చెప్పిన పొన్నం

వ్యక్తం చేయడం, దీనికి పొన్నం ప్రభాకర్ సోషల్ మీడియా వేదికగా వివరణ ఇవ్వడమూ విదితమే. ఈ వివాదం కాస్తా ముదురుతుండడంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మంత్రులు ఇద్దరినీ తన నివాసానికి ఆహ్వానించి ఇరువురి మధ్య సయోధ్య కుదిర్చారు. బుధవారం ఉదయం మహేశ్ గౌడ్ నివాసంలో భేటీ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. “నేను ఆ వ్యాఖ్యలు చేయకపోయినా, ప్రస్తుతం జరుగుతున్న ప్రచారంతో మంత్రి అడ్లూరి మనస్తాపం చెందారు. అందుకే ఆయనకు క్షమాపణలు చెబుతున్నాను. అడ్లూరికి, నాకు పార్టీ సంక్షేమం తప్ప మరో ఉద్దేశం లేదు” అని అన్నారు.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్

(మొదటిపేజీ తరువాయి)

పార్టీలో తీవ్రస్థాయిలో మంతనాలు జరి గాయి. పలువురు ఆశా వహులు ఢిల్లీ స్థాయిలో గట్టి లాబీయింగ్ నడిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం పలు సర్వేలు, స్థానిక నాయకుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంది. చివరకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదంతో నవీన్ యాదవ్ పేరును ఖరారు చేశారు. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ బుధవారం ప్రకటన విడుదల చేశారు. నియోజకవర్గంలో యువ నాయకుడిగా, స్థాని కంగా మంచి పట్టున్న నేతగా నవీన్ యాదవ్‌కు పేరుంది. ఆయన తండ్రి బంజారాహిల్స్ కార్పొ రేటర్‌గా పనిచేయడం, నియోజకవర్గంలోని ఓటర్లతో తన కుటుంబానికి సత్సంబంధాలు ఉండటం ఆయనకు కలిసివచ్చే అంశాలుగా పార్టీ అధిష్టానం భావించింది. యాదవ సామా జికవర్గానికి చెందిన వ్యక్తి కావడం, యువతలో మంచి ఆదరణ ఉండటంతో గెలుపు అవకాశా లు మెరుగ్గా ఉంటాయని హైకమాండ్ అంచనా వేసింది. ఈ సమీకరణాలన్నింటినీ బేరీజు వేసు కున్న తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక పోలింగ్ జరుగనుండగా, నవంబర్ 14న ఫలితాలు వెలువడనున్నాయి.

## తెలంగాణ టి-ఫైబర్‌కు జాతీయ గుర్తింపు

(మొదటిపేజీ తరువాయి)

జ్యోతిరాదిత్య సింధియా ఈ చొరవను “ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్” గా అభివర్ణించారు. గ్రామీణ బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీకి వినూత్న విధానాన్ని అవలం భిస్తున్నందుకు తెలంగాణ ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబును అభినం దించారు. ఈ సందర్భంగా కేంద్ర సమాచార శాఖ మంత్రి అధ్యక్షతన జరిగిన ఐటీ మంత్రుల రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొ న్నారు. భారత్ నెట్ అమలును వేగవంతం చేయడానికి, రైట్ ఆఫ్ వే (ఆర్ఓ డబ్ల్యూ) సవాళ్లను పరిష్కరించడానికి, జాతీయ, రాష్ట్ర డిజిటల్ ఆస్తులను రక్షిం చడానికి సైబర్ సెక్యూరిటీ ఫ్రేమ్ వర్క్ లను బలోపేతం చేయడానికి కేంద్రంతో భాగస్వామ్యం కుదుర్చుకోవడానికి తెలంగాణ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ప్రతి ఇల్లు, సంస్థ, వ్యాపారాలకు హై-స్పీడ్ కనెక్టివిటీని అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రధాన బ్రాడ్ బ్యాండ్ చొరవ అయిన టి-ఫైబర్ కింద సాధించిన పురోగతిని ఆయన వివరించారు. మంత్రితో పాటు టి-ఫైబర్ మేనేజింగ్ డైరెక్టర్ వేణు ప్రసాద్ పన్నీరు కూడా ఉన్నారు. పైలట్ గ్రామాల నుంచి రాష్ట్ర విజయగాథలు, డేటా-ఆధారిత ఫలితాలను ఆయన వివరించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2025 అక్టోబర్ 8 నుంచి అక్టోబర్ 11 వరకు నాలుగు రోజులపాటు జరగనుంది. డిజిటల్ టెక్నాలజీ, టెలికాం ఆవిష్కరణలకు భారతదేశ ప్రధాన వేదికగా విధాన రూపకర్తలు, పరిశ్రమ నాయకులు, ప్రపంచ నిపుణులను ఒకచోట చేర్చింది.

# మరో రెండ్రోజులు మోస్తరు వర్షాలు

**కొనసాగుతున్న రుతుపవనాల ఉపసంహరణ**

**ఈ నెల 16 వరకు పూర్తి కానున్న ప్రక్రియ**

**ఈ సీజన్‌లో సాధారణం కంటే 32 % అధికంగా వర్షాలు**



హైదరాబాద్: రాష్ట్రంలో రానున్న రెండ్రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నెల 16వ తేదీ నాటికి పూర్తిస్థాయిలో ఉపసంహరణ ప్రక్రియ పూర్తవు తుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ సమయంలో రుతుపవనాల కదలికలు వేగంగా ఉండటంతో వర్షాలకు అనుకూల వాతావరణం ఉంటుందని చెబుతున్నారు. దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణ, రాయలసీమ, అంతర్గత తమిళనాడుల మీదుగా గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. దీంతో రానున్న రెండు రోజులు చాలా ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంటుందని అధికారులు వివరించారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుసాయి. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల సీజన్ (జూన్1 నుంచి)లో రాష్ట్రవ్యాప్తంగా 77.32 సెంటీమీటర్ల సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా.. 102.37 సెంటీమీటర్ల వర్షం కురిసింది. సాధారణం కంటే 32 శాతం అధిక వర్షపాతం నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా 7 జిల్లాల్లో అత్యధిక వర్షపాతం నమోదు కాగా.. 16 జిల్లాల్లో అధిక వర్షపాతం, 10 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. గతేడాది సీజన్‌తో పోలిస్తే ఈసారి 4 శాతం అధికవర్షపాతం నమోదైంది.

**పిడుగుపాటుకు ఇద్దరు మృతి**

యాచారం/మాడ్గుల: వేర్వేరు ఘటనల్లో పిడుగుపాటుకు గురై రంగారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు మృతి చెందారు. వివరాలు.. యాచారం మండలం నల్లవెల్లికి చెందిన జోగు మనీశ్ (12) ఏడో తరగతి చదువుతున్నాడు. బుధవారం సాయంత్రం స్కూల్ నుంచి వచ్చిన తర్వాత ఆడుకునేందుకు బయటకు వెళ్లాడు. ఈ క్రమంలో ఒక్కసారిగా పిడుగు పడటంతో బాలుడు అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. వెంటనే మాల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మాడ్గుల మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లికి చెందిన బుచ్చయ్య (56) పశువులకు మేత వేయడానికి వెళ్లి పిడుగుపాటుకు గురై మృతిచెందాడు.

## నేడు ఈరన్ ప్రేమ్ కుమార్ ప్రధమ వర్ధంతి



మాదాపూర్ వార్త మిర్రర్ : శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ కు చెందిన ఈరన్ ప్రేమ్ కుమార్ అను వ్యక్తి 09-10-2024 సంవత్సరంలో మరణించారు. కాగా నేడు తేదీ 09-10-2025 గురువారం నాడు మధ్యాహ్నం 12:30 నీ “ల కు తాను ప్రధమ వర్ధంతి కార్యక్రమాన్ని మా గృహ నందు కార్యస్థలం ఏ.ఎన్. బ్యాంకెట్ హాల్, హల్కాపూర్ రోడ్డు, ఆలీజాపూర్, ఉప్పలగూడ మణికొండ హైదరాబాద్ నందు ఈ కార్యక్రమం జరుగుతుందని నాన్న -అమ్మ కీర్తిశేషులు నరసింహ, యాదమ్మ భార్య-ఈ లక్ష్మీ, కుమారులు ఈ -కిరణ్ కుమార్, కూతురు -విమల, మనమడు - నిరూష్ . ఈరన్ కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు తెలిపారు.

## రాష్ట్రంలో రెండు దగ్గు మందులపై నిషేధం

### డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్(డిసిఎ)

రాష్ట్రంలో రెండు దగ్గు మందులను నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రీలైఫ్, రెస్పీఫ్రెష్- టీఆర్ కఫ్ సిరప్‌లను విక్రయించొద్దంటూ అందులో డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్(డిసిఎ) పేర్కొంది. మధ్యప్రదేశ్,రాజస్థాన్‌లోని భోపాల్‌లోని లేబరేటరీల నుంచి ఈ రెండు దగ్గు మందుల్లోనూ కల్తీ జరిగినట్లు తమ సమాచారం లభించినట్లు డిసిఎ డైరెక్టర్ జనరల్ షహనాజ్ ఖాసీం పేర్కొన్నారు. ప్రజలు వెంటనే ఈ రెండు దగ్గు మందులు వాడకాన్ని నిలిపివేయాలని సూచించారు. ఎక్కడైనా ఈ రెండు దగ్గు మందులు విక్రయిస్తే వెంటనే డిసిఎ టోల్ ఫ్రీ నెంబర్ 1800 599 6969కు ఫోన్ చేసి సమాచారం అందజేయాలని కోరారు.

## భారత్‌తో సంబంధాలు సరిదిద్దండి

(మొదటిపేజీ తరువాయి)

వీరంతా, ఈ చర్యలు ఇరు దేశాల మధ్య సంబంధాలను దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. లేఖపై సంతకం చేసిన వారిలో డెబొరా రాస్, రో ఖన్నా, ప్రమీలా జయపాల్, రాజా కృష్ణమూర్తి వంటి ప్రముఖ డెమోక్రాటిక్ నేతలు ఉండగా, రిపబ్లికన్ పార్టీ నుంచి ఒక్కరు కూడా లేకపోవడం గమనార్హం. “మీ పరిపాలనలో తీసుకుంటున్న చర్యల వల్ల, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌తో సంబంధాలు ఉద్రిక్తంగా మారాయి. ఇది రెండు దేశాలకూ ప్రతికూల పరిణామాలకు దారి తీస్తోంది. ఈ కీలక భాగస్వామ్యాన్ని సరిదిద్దడానికి మీరు తక్షణమే చర్యలు తీసుకోవాలి” అని వారు తమ లేఖలో స్పష్టం చేశారు. తామంతా పెద్ద సంఖ్యలో భారతీయ-అమెరికన్లు నివసించే జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నామని, వారికి భారత్‌తో బలమైన సాంస్కృతిక, ఆర్థిక బంధాలున్నాయని గుర్తుచేశారు. ట్రంప్ ప్రభుత్వం పెంచిన సుంకాల వల్ల అమెరికా వినియోగదారులపై ధరల భారం పడుతోందని, అమెరికన్ కంపెనీలు ఆధారపడే సరఫరా గొలుసులు దెబ్బతింటున్నాయని ఎంపీలు ఆవేదన వ్యక్తం చేశారు. సెమీకండక్టర్ల నుంచి ఆరోగ్య సంరక్షణ, ఇంధనం వరకు అనేక కీలక రంగాలలో అమెరికా తయారీదారులు భారత్‌పై ఆధారపడి ఉన్నారని వివరించారు. ఈ సుంకాల పెంపు ఇరు దేశాల్లో లక్షలాది ఉద్యోగాలకు ముప్పు తెచ్చిపెడుతుందని హెచ్చరించారు. అమెరికా అనుసరిస్తున్న కఠిన వైఖరి కారణంగా, భారత ప్రభుత్వం రష్యా, చైనాలతో దౌత్య, ఆర్థిక సంబంధాలను పెంచుకునేలా ఒత్తిడికి గురవుతోందని వారు హెచ్చరించారు. “ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనా దూకుడుకు కళ్లెం వేయడంలో భారత్ పాత్ర ఎంతో కీలకం. ఆస్ట్రేలియా, జపాన్‌లతో కలిసి ‘క్వాడ్’ కూటమిలో అమెరికాకు భారత్ ఒక ముఖ్యమైన భాగస్వామి. ఇలాంటి సమయంలో మన చర్యలు భారత్‌ను దూరం చేసేలా ఉండకూడదు” అని వారు హితవు పలికారు. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలే తప్ప, ఘర్షణ వైఖరి తగదని వారు ట్రంప్‌కు సూచించారు.



## లగ్జరీ కార్ల స్మగ్లింగ్ కేసులో ఈడీ సోదాలు

**దుల్కర్ సల్మాన్, పృథ్వీరాజ్ సుకుమారన్, అమిత్‌పై ఆరోపణలు**

**కేరళ, చెన్నైలో 17 చోట్ల సోదాలు నిర్వహించిన ఈడీ అధికారులు**

**భూటాన్ నుంచి అక్రమంగా లగ్జరీ కార్లు దిగుమతి చేసుకున్నట్లు కేసు**

కోచి: భూటాన్ నుంచి లగ్జరీ కార్ల స్మగ్లింగ్ కేసులో మాలీవుడ్‌కు చెందిన ప్రముఖ నటుల కార్యాలయాలు, ఇళ్లల్లో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు బుధవారం సోదాలు నిర్వహించారు. కేరళ, తమిళనాడుల్లో ఏకకాలంలో 17 చోట్ల ఈ సోదాలు జరిగాయి. ప్రముఖ మాలీవుడ్ నటులు దుల్కర్ సల్మాన్, పృథ్వీరాజ్ సుకుమారన్, అమిత్ చక్కలకల్ తోపాటు పలువురు లగ్జరీ వాహనాల యజమానుల ఇళ్లు, ఆటో వర్క్‌షాప్‌లు, వ్యాపారుల ఆస్తుల్లో ఈ సోదాలు నిర్వ హించారు. కేరళలోని ఎర్నాకులం, త్రి స్సూరు, కోజికోడ్, మలప్పురం, కొట్టా యం, తమిళనాడులోని కోయంబత్తూ రు, చెన్నై తదితర ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. చెన్నైలో మాలీవుడ్ సూపర్‌స్టార్ మమ్ముట్టికి చెందిన ఓ ప్రాపర్టీలో కూడా సోదాలు నిర్వహించినట్లు ఈడీ అధికారులు తెలిపారు. మమ్ముట్టి కుమారుడే దుల్కర్ సల్మాన్ అన్న విషయం తెలిసిందే.

# ఇంద్రకీలాద్రి కనక దుర్గమ్మను దర్శించుకున్న రవీందర్ యాదవ్...





జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం ఖాయం రవీందర్ యాదవ్ స్పష్టం.....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : విజయవాడలోని ఇంద్రకీలాద్రి కనుక దుర్గమ్మ అమ్మవారిని భారాస రాష్ట్ర నాయకులు, శేరిలింగంపల్లి యువ నేత రవీందర్ యాదవ్ దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రి దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ కు అమ్మవారి ప్రసాదాలను అందజేశారు. రానున్న అన్ని ఎన్నికల్లో భారాస ఘన విజయం సాధించాలని బెజవాడ కనుక దుర్గమ్మను మొక్కున్నట్లుగా రవీందర్ యాదవ్ వెల్లడించారు. స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలుచుకుంటాము అని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి ఆగిపోయిందన్నారు. కాంగ్రెస్ నేతలకు రాష్ట్రాన్ని దోచుకోవడంలో ఉన్న ఆసక్తి అభివృద్ధి చేయడంలో లేదన్నారు. సీఎంగా కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్నింట్లో అగ్రపథంలో నిలిచిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని తేవడమే కాకుండా అభివృద్ధి చేసి చూపించిన ఘనత కేసీఆర్ కే దక్కిందని కొనియాడారు. మున్సిపల్, ఐటీ శాఖల మంత్రిగా నాడు కేటీఆర్ హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరాల సరసన నిలబెట్టారన్నారు. దాన్ని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కాపాడటంలో విఫలం అయ్యిందన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా రూపు రేఖలు మార్చిన కేటీఆర్ ను కుట్ర పూరితంగా ఇబ్బందులు పెట్టేలా కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది సరైన విధానం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలను వంచించేలా కాంగ్రెస్ సర్కార్ తీరు ఉందన్నారు. బీసీలు కాంగ్రెస్ పార్టీని తరిమి తరిమి కొట్టే రోజులు దగ్గర్లో ఉన్నాయి అని వెల్లడించారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమల "హై"డ్రామా

**- మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



కల్వకుర్తి, అక్టోబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి:- తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను ఇప్పటివరకు అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని కల్వకుర్తి ఎమ్మెల్యే జయపాల్ యాదవ్ తీవ్రంగా విమర్శించారు.కల్వకుర్తి మండలంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ గ్యారంటీల బాకీ కార్డు ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నికలలో ఇచ్చిన హామీలను 22 నెలలు గడిచినా అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన అసమర్థంగా అభివర్ణించారు.ఇకపోతే, స్థానిక ఎన్నికల ముందు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్న హామీ పై కూడా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. సుప్రీంకోర్టు ఈ రిజర్వేషన్‌ను తిరస్కరించడంతో, మళ్లీ పాత విధానానికే వెళ్తుండటాన్ని ఆయన ఎత్తి చూపారు.42 శాతం రిజర్వేషన్ చట్ట విరుద్ధమని కూడా తెలియని నాయకులు ఈ ప్రభుత్వంలో కొనసాగుతున్నారంటే అది దురదృష్టకరం" అని విమర్శించారు. రిజర్వేషన్ ల గందరగోళం కోర్టులో ఉన్న పరిస్థితుల్లో ఎన్నికల షెడ్యూల్ ఎలా విడుదల చేస్తారని ప్రశ్నించారు.ఈ విధంగా ప్రజలను మోసం చేసే కాంగ్రెస్ ప్రభుత్వానికి భవిష్యత్తులో ఏ అవకాశం ఉండదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన పై కూడా ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యం, మాజీ వైస్ చైర్మన్ సాహెద్,సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షులు ఎముక జంగయ్య, సూర్యలత కాటన్ మిల్ కార్మిక సంఘం అధ్యక్షులు సూర్య ప్రకాష్, వెల్దండ మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు లక్ష్మీనరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ గౌడ్,మనోహర్ రెడ్డి, నాగుల్ నాయక్, మాజీ కౌన్సిలర్ సైదులు గౌడ్, పాల్గొన్నారు.

# పుట్టింటి గౌరమ్మ ఎంపికైన తెలంగాణ యంగ్ ఫిల్మ్ మేకర్ కునమల్ల సుమన్



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 8

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్ కార్యక్రమంలో, మూడు నిమిషాల నిడివిలో తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలు మరియు ప్రభుత్వ పథకాలను ప్రతిబింబించేలా రూపొందించిన "పుట్టింటి గౌరమ్మ" అనే షార్ట్ ఫిలిం ఎంపికైంది. ఈ షార్ట్ ఫిలింకు దర్శకుడు, నటుడు, నిర్మాతగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలం, అల్లిపూర్ గ్రామానికి చెందిన కునమల్ల సుమన్ వ్యవహరించారు. తెలంగాణ ప్రభుత్వంబుధవారం రోజున విడుదల చేసిన వివరాల్లో, ఎంపికైన చిత్రాలకు తగిన పారితోషికాలు మరియు గుర్తింపులు ఇవ్వబడతాయని పేర్కొంది. మొదటగా ఈ నెల 9న జరగవలసిన కార్యక్రమం, ఎన్నికల కారణంగా వాయిదా పడగా, కొత్త తేదీని త్వరలో ప్రకటించనున్నారు. తెలంగాణ సాంస్కృతి విలువలు, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేసే ఉద్దేశంతో ఈ సినిమా రూపొందించానని సుమన్ తెలిపారు. ప్రభుత్వం ఇలాంటి ప్రతిభావంతుల్ని ప్రోత్సహించడం సంతోషకరమని, భవిష్యత్తులో కూడా తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే కథలతో అద్భుతమైన చిత్రాలను తీస్తానని ఆయన తెలిపారు.సుమన్ ఇప్పటికే ఎన్నో పాటలు చేసి, నటనలో తన ప్రత్యేకతను చూపించారు. ఆయన ప్రతిభను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వానికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి..

**– ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ**




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 08

చౌటుప్పల్ మండల కేంద్రం లోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక మీడియా సమావేశ కార్యక్రమంలో కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తూ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ మాట్లాడుతూ మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను అవమానించిన మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు తీవ్రంగా ఉద్యమాన్ని మలచి ఆందోళనలు, నిరసనలు వ్యక్తం చేయడం జరిగింది. మంత్రి పొన్నం ప్రభాకర్ కు మాదిగ ల ఉద్యమ రుచి చూపిస్తామని మంత్రి పదవి భర్తరాఫ్ చేసేదాకా పోరాటం చేస్తామని అన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన మంత్రి పై పొన్నం అనుచిత వ్యాఖ్యలు చేస్తే పొన్నం ప్రభాకర్ పక్కనే కూర్చున్న దళిత వర్గానికి చెందిన మంత్రి వివేక్ పొన్నం వ్యాఖ్యలు ఖండించక పోవడంవిడ్డూరమని దళిత మంత్రి గా మిమ్మల్ని చూసి దళితులు నివ్వెర పోతున్నారని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం లో దళిత జాతీ ఆత్మగౌరవ పథాకగా సాగుతున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై ఈగ వాలిన దళిత జాతీ మాదిగలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.ఈ కార్యక్రమం ఎమ్మార్పియస్ సీనియర్ నాయకులు, తూర్పింటి యాదయ్య, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు కొయ్యలగూడెం వెంకటేష్,మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్, మాదిగ జర్నలిస్టు ఫోరం మండల అధ్యక్షులు ఆరుట్ల లింగస్వామి, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతమ్, ఎర్ర అర్జున్, ఎర్ర విగ్నేష్ , బోయ కిరణ్ కుమార్ పాల్గొన్నారు



## బిజెపి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ప్రముఖులకి దసరా శుభాకాంక్షలు తెలిపిన కృష్ణమూర్తి చారి..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :దసరా పండుగ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి చారి నాంపల్లి బిజెపి రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్ర రావు ని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజి రెడ్డి ని, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ని, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ని, బిజెపి సీనియర్ నాయకురాలు మేడోజు ఉమా ను మర్యాద పూర్వకంగా కలిసి పండగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సునంద కృష్ణమూర్తి, రాజేందర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## న్యూ మధురానగర్ లో పర్యటించిన ఎఐసిసి కోఆర్డినేటర్ రాఘవేందర్ రెడ్డి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి

అక్టోబర్ 08 : మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో 5వ డివిజన్ న్యూ మధురానగర్ కాలనీలో పర్యటించిన ఏఐసీసీ కోఆర్డినేటర్ రాఘవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నా దృష్టికి వచ్చిన సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి పెడతామని.... అదేవిధంగా మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి శాంక్షన్ చేసిన పెండింగ్ పనులను బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 5వ డివిజన్ ప్రెసిడెంట్ ప్రతాపరెడ్డి, న్యూ మధురానగర్ కాలనీ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి, కుమార్, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్ అక్టోబర్08 ( వార్త మిర్రర్ ) నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కొలుకుళ్ళ పెళ్లి సత్తమ్మ – కీర్తిశేషులు వెంకటేష్ దంపతుల కుమార్తె జ్యోతి– రవి నూతన దంపతుల నిశ్చితార్థ కార్యక్రమం శ్రీ వెంకటేశ్వర గార్డెన్ లో వారి నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్, బిఆర్ఎస్ నాయకులు ఉప్పల శీను, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పలకృష్ణ, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, రాచకొండ రమేష్, పున్నం యాదగిరి, ఏపూరి రమేష్, గోపాల్, ఆర్ రమేష్, యు నరేష్, పి బాలయ్య, యు కృష్ణయ్య, కే యాదగిరి, కే మధు, పాల్గొన్నారు.



## వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,పుర ప్రముఖులు..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మియాపూర్ న్యూ కాలనీ నివాసులు బాబు మాధవి ల వివాహ వేడుక లింగంపల్లి లోని జె.వి.ఎన్ గార్డెన్ లో జరిగింది. వధూవరుల కుటుంబాల ఆహ్వానం మేరకు తెలంగాణ పిసిసి ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ యలమంచి ఉదయ్ కిరణ్, మియాపూర్ డివిజన్ కు చెందిన నాయకుల తో కలిసి మియాపూర్ న్యూ కాలనీ నివాసులు బాబు, మాధవి దంపతుల వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ జగదీశ్వర్ గౌడ్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ తో పాటు , వీరమల్ల వీరేంద్ర గౌడ్, మన్నెపల్లి సాంబశివరావు, తాండ్ర రాంచందర్ గౌడ్, దోర్నాల రవికుమార్ గౌడ్ లు పలువురు నాయకులు హాజరై వధూవరులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, ఘౌస్, వంశీ, తులసి, గోకినేపల్లి రమేష్, వంశీ కృష్ణ, రత్నాచారి, సాయి, సతీష్, వినోద్, కామినేని వాసు, నాగసాయి తదితరులు పాల్గొని దంపతులకు అభినందనలు ,ఆశీర్వాదలు అందజేశారు.వధూవరులు సుఖసమృద్ధి, ఆనంద భరితమైన దాంపత్య జీవితాన్ని గడపాలని ఈ సందర్భంగా పాల్గొన్న వారంతా ఆశీర్వదించారు.

# కల్వకుర్తి ఆర్టీసీకి దసరా పండగ

**- తొమ్మిది రోజుల్లో రూ"5.97 కోట్లు ఆదాయం**



కల్వకుర్తి అక్టోబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి:-దసరా పండుగ సమయంలో ఆర్టీసీ స్పెషల్ ఆపరేషన్‌కు అద్భుత స్పందన లభించింది.తొమ్మిది రోజుల్లో కల్వకుర్తి డిపో రూ. 5.97 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది.ఇది మిగతా అన్ని డిపోల కంటే ఎక్కువగా ఉండి, మహబూబ్ నగర్ రీజియన్‌లో ప్రథమ స్థానాన్ని సాధించింది.మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ద్వారా అన్ని వర్గాల ప్రజలు సురక్షితంగా గమ్యం చేరేందుకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. ఆక్యుపెన్సీ రేషియో 105 శాతం నమోదుకావడం. హర్షించదగిన విషయ మని అన్నారు .డ్రైవర్లు, కండక్టర్లు, సూపర్వైజర్లు, గ్యారేజ్ సిబ్బంది నీ డిపో మేనేజర్ సుభాషిని సంతోషం వ్యక్తం చేశారు.



## సుప్రీమ్ కోర్ట్ సి,జె పై దాడి అంటే దేశ గౌరవంపై దాడి

**- లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో ప్రజాసంఘ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ సుప్రీమ్ కోర్ట్ మన రాజ్యాంగానికి రక్షకుడు అది మన ప్రజాస్వామ్యానికి ప్రాణం, న్యాయం కోరిన ప్రతి పౌరుడి చివరి ఆశ్రయంఅక్కడే మన హక్కులు, స్వేచ్ఛలు,న్యాయమన్న విశ్వాసం నిలుస్తాయి.అలాంటి మహత్తరమైన సంస్థకు నాయకత్వం వహిస్తున్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ గారిపై, కేవలం వ్యక్తిగత దాడి కాదు,ఇది భారత రాజ్యాంగం మీద దాడి,ప్రజాస్వామ్యం మీద దాడి న్యాయం మీద దాడి భారతదేశానికే ఘోర అవమానం,న్యాయస్థానం స్వతంత్రంగా ఉంటేనే ప్రజాస్వామ్యం నిలుస్తుంది,న్యాయమూర్తి గౌరవం కూలిపోతే, దేశ ప్రతిష్ఠ కూలిపోతుంది ఇది ప్రతి భారతీయుడి అవమానం అని కొనియాడారు, సీజేకే భద్రత లేకుంటే సామాన్య ప్రజలకు భద్రత ఎలా కల్పిస్తారు అని తెలియజేశారు, వెంటనే అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఎంఆర్ పిఎస్ మండల అధ్యక్షులు మోత్కుపల్లి రవి, మరియు ఐలయ్య, శివానాయక్,రామచందర్,మైపాల్, తదితరులు పాల్గొన్నారు



# స్థానిక ఎన్నికలు రూ. 50 వేలు దాటితే సీజ్

### జూబ్లీహిల్స్ బైపోల్ కారణంగా హైదరాబాద్ లోనూ ఎన్నికల నియమావళి అమలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

స్థానిక ఎన్నికలు రూ. 50 వేలు దాటితే సీజ్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. స్థానిక ఎన్నికలతో పాటు జూబ్లీహిల్స్ బైపోల్ కారణంగా హైదరాబాద్ లోను ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చింది దీంతో సంక్షేమ అభివృద్ధి పనులకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు సరైన పత్రాలు లేకుండా 50 వేల కంటే ఎక్కువ తరలిస్తే పోలీసులు స్వాధీనం చేసుకుంటారు



# న్యూస్ 9టీవీ మేనేజింగ్ డైరెక్టర్ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి అక్టోబర్ 8

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల సాయిబాబా దేవాలయంలో అనుపురం లింబాద్రిగౌడ్ ఆధ్వర్యంలో న్యూస్ 9 టీవీ మేనేజింగ్ డైరెక్టర్ కోడూరి భూపతి గౌడ్ జన్మదిన సందర్భంగా పండితులు శివశంకర్ శర్మ ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు.. అనంతరం పెద్దల సమక్షంలో బర్త్డే కేకును కట్ చేసి అందరికీ అందజేశారు... ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాటిపల్లి గంగారెడ్డి, మాజీ సర్పంచ్ సామల లావణ్య వేణు, మాజీ ఉపసర్పంచ్ కడార్ల చంద్రశేఖర్, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరు వేణు, ఇటిక్యాల బీసీ సంఘం అధ్యక్షుడు రొట్టె శ్రీధర్, సీనియర్ నాయకులు డాక్టర్ రఘునాథ్, పోతవేణి రాజేందర్ గౌడ్, మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, ప్రతాపరెడ్డి, నల్ల గంగారెడ్డి, చంద్రకంటి రవీందర్, కటిక రాజేశం, కనపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 08

అప్రమత్తంగా ఉంటే అగ్ని ప్రమాదాలను చాకచక్యంగా నివారించవచ్చునని అగ్నిమాపక స్టేషన్ ఆఫీసర్ శివాజీ అన్నారు. బుధవారం చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని ప్రతిభ ఒకేషనల్, శ్రీ మేధా జూనియర్ కళాశాలలో అగ్నిమాపక అధికారులు అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,వాటి నివారణ గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.అగ్ని మాపక నివారణ చర్యలు, అనుసరించవలసిన చర్యలు, ఫైర్ సర్వీస్ సిబ్బంది విద్యార్థులకు డెమో ద్వారా అవగాహన కల్పించారు. ప్రజలు ఏదైనా అగ్నిప్రమాదం సంభవించినప్పుడు వెంటనే 101 కి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ శివాజీ, పాండు జమిందార్, భాగ్య నాయక్, నరేష్, నరసింహ, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు..



# డాక్టరేట్ పురస్కారం అందుకున్న తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర కూ ఘన సన్మానం

### సన్మానించిన నల్లగొండ జిల్లా సగర సంఘం నాయకులు

నల్లగొండ వార్త మిర్రర్ ప్రతినిధిఢిల్లీలో జరిగిన అమెరికా కాలిఫోర్నియా గ్లోబల్ యూనివర్సిటీ వారు అందించిన డాక్టరేట్ పురస్కారాన్ని అందుకున్న తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర గారిని నల్లగొండ జిల్లా సగర సంఘం అధ్యక్షులు నేర్లకంటి రవికుమార్ సగర ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర.నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బలుగూరి కరుణాకర్ సగర.జిల్లా సీనియర్ సగర సంఘం నాయకులు కల్లేట్ల పెద్ద మారయ్య సగర.కొలుగూరి రామకృష్ణ సగర.బల్గురి లక్ష్మయ్య సగర.మరియు బలుగూరి ప్రశాంత్ సగర.. బలుగూరి రాజేష్ సగర తదితరులు పాల్గొన్నారు..

# సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై మతోన్మాదుల దాడిని ఖండించండి

### జిల్లా అధ్యక్ష కార్యదర్శులులిపల్లె మధుకృష్ణ, గడ్డం వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 08

ఇది ఒక వ్యక్తి పై జరిగిన దాడి కాదు అత్యున్నతమైనటువంటి భారత రాజ్యాంగం పైన జరిగిన దాడిగా పరిగణించాలి, దాడిని ఖండించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధుకృష్ణ గడ్డం వెంకటేష్ అన్నారు. బుధవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భావజాలం కలిగినటువంటి రాకేష్ కిషోర్ అని న్యాయవాది కోర్టు ఆవరణలోనే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైన దాడికి యత్నించడం సిగ్గుచేటు అని రాజ్యాంగ బద్ధంగా పరిపాలన చేయవలసినటువంటి ప్రజా ప్రభుత్వాలే ఇటువంటి మనువాదులకు అండగా ఉండటం కూడా ఇటువంటి చర్యలను ప్రోత్సహించినట్టు అవుతుంది అని వారు అన్నారు. ద్వేషాలను విద్వేషాలను మనోభావాలను భావోద్వేగాలను రెచ్చగొడుతున్నటువంటి సంఘ పరివార్ భావజాలం వ్యాప్తి చెందడంతో ఈ దేశంలో ఇటువంటి చర్యలు క్రమంగా జరుగుతూ ఉన్నాయి. ఈ దేశాన్ని పరిపాలిస్తున్నటువంటి మనువాద వారసులు పూర్తిగా ఈ చర్యకు బాధ్యత వహించి ఈ పదవులకు రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు రాజకీయాలకు అతీతంగా రాజ్యాంగబద్ధమైనటువంటి వ్యవస్థ పై దాడి చేయడం అంటే భారత ప్రజాస్వామ్యం పైనే దాడి చేయడం అనేది ప్రతి ఒక్కరు గుర్తించాలి.. వామపక్షవాదులు ప్రజాస్వామ్యవాదులు మానవవాదులు హక్కుల కార్యకర్తలు పలు ప్రజా సంఘాలు ఈ నిరసన కార్యక్రమాలకు మద్దతు ఇచ్చి ఇటువంటి దాడులు మళ్లీ పునరావృతం కాకుండా గట్టిగా బుద్ధి




చెప్పాలి అని వారు పిలుపు ఇచ్చారు.భారత ప్రధాన న్యాయమూర్తి పైన జరిగిన దాడిని ప్రతి ఒక్కరూ ఖండించినప్పుడే ప్రజాస్వామ్య మరియు న్యాయ వ్యవస్థకు పూర్తి రక్షణ కల్పించినట్టు అవుతుంది అప్పుడే న్యాయ వ్యవస్థను ప్రతి ఒక్కరు కూడా రక్షించుకోగలమని వారు అన్నారు. వీరితోపాటు జిల్లా సహాయ కార్యదర్శి ఎండి ఖయ్యూం, ఎండి సలీం, గుడ్డేటి సుర్జిత్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, రాజశేఖరరెడ్డి, ఎక్కరాజు గణేష్ తదితరులు పాల్గొన్నారు..

# సూర్యగిరి ఎల్లమ్మ సాక్షిగా అసత్య ప్రచారాలకు తావు లేదు...రామిడి రామిరెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08 : బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్లో బిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి నిర్వహించిన ప్రెస్ మీట్ లో బిజెపి నాయకులు చేసిన వ్యాఖ్యలపై మహేశ్వరం నియోజకవర్గ మాజీ ప్రజా ప్రతినిధులు స్పందించారు.బిఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి మతపరమైన సమానతకు కట్టుబడి ఉన్న నాయకురాలు అని, ఏ మతానికి అన్యాయం జరగకుండా సమాన అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తారని. ప్రాంతంలోని దేవాలయాల అభివృద్ధికి సబితా ఇంద్రారెడ్డి విశేష కృషి చేసిన విషయాన్ని వారు గుర్తు చేశారు. ముఖ్యంగా: సబితా ఇంద్రా రెడ్డి మీ కన్నా పెద్ద హిందూ అన్నదానికి నిదర్శనం ఇదే దేవతాల గుట్టలో 45 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహం,కేసీ తండాలో 40 అడుగుల పరమేశ్వరుడి విగ్రహం, అలాగే 8 ప్రధాన పురాతన దేవాలయాల అభివృద్ధి కొరకు కోట్లు రూపాయల నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. మతపరమైన విశ్వాసాలను రాజకీయ లబ్ధి కోసం వక్రీకరించడం తగదు. ప్రజలకు వాస్తవాలు తెలుసు, అవగాహన ఉంది. ఎవరైనా రాజకీయ ప్రయోజనాల కోసం అసత్య ప్రచారం చేస్తే, ప్రజలే తగిన సమాధానం ఇస్తారు.అని అన్నారు ఈ సమావేశంలో మాజీ ప్రజాప్రతినిధులు



సుర్వ గంటి అర్జున్, పెద్దబావి ఆనంద్ రెడ్డి, పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు రామ్ రెడ్డి, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల రిజర్వేషన్లపై బీజేపీ కుట్ర:కె ఎల్ ఆర్

### ఓట్ల దొంగతనం చేస్తూ... అధికారం కోసం పాకులాట

### ఓట్ చోరీపై ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరణ

### అమీర్ పేటలో విస్తృతంగా ప్రచారం చేసిన కిచ్చెన్న

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08 : దేశంలో ఓట్ల దొంగతనం జరుగుతుందని మరోసారి ఆరోపించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి బుధవారం మహేశ్వరం మండలం అమీర్ పేట గ్రామంలో ఓట్ చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమంలో కేఎల్ఆర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ... రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులు, రిజర్వేషన్లను బీజేపీ కేంద్ర సర్కార్ అణిచివేస్తుందని ఆరోపించారు.బీజేపీకి సపోర్ట్ చేయకుంటే అర్హుల ఓట్లను సైతం బీజేపీ తొలగిస్తుందని విమర్శించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అధినాయకత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఓటచోరీ పై సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టారని లక్ష్మారెడ్డి గుర్తు



చేశారు.అంతకు ముందు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ ఉద్యమాన్ని గడపగడపకు తీసుకెళ్లేందుకు ప్రతీ కాంగ్రెస్ సైనికుడు, మహిళా విభాగం నేతలు, నాయకులు కృషి చేయాలని కేఎల్ఆర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏపీకే , పీఎం కిసాన్ లింకులు ఓపెన్ చేయొద్దు

### జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి అక్టోబర్ 08

సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ ఏపీకే , పిఎం కిసాన్ లింకులు ఓపెన్ చెయ్యొద్దని అపరిచిత వ్యక్తులు చరవాణి కి కాల్ చేసి ఓటిపిలు చెప్పమని బ్యాంకు లోన్లు ఉన్నాయని బ్యాంకు ఖాతాలు ఖాళీ అవుతున్నాయి కావున ఇలా రకరకాలుగా కాల్ చేసి అమాయక ప్రజలు బలి అవుతున్నారు కావున ఏమైనా లింకులు వస్తే ఏదైతే డిపార్ట్మెంట్ ఉంటదో ఆ డిపార్ట్మెంట్ అధికారులను సంప్రదించి సలహా తీసుకోవాలని జిల్లా ప్రజలందరికీ పత్రిక ప్రకటనలో తెలియజేస్తున్నాను

# 10 కోట్ల మేర బాకీలు ఏగొట్టి తిరుగుతున్న వ్యక్తి అన్న ఇంటి వద్ద బాధితుల ఆందోళన

మిర్యాలగూడ, అక్టోబర్ 8:- (వార్త మిర్రర్) నల్గొండ జిల్లా పెద్ద అడిశర్లపల్లి మండలంలోని పడమటితండాలో ఇటీవల అధికవడ్డీల ఆశ చూపి భాదితులకు మొండిచేయి చూపించి 10 కోట్ల మేర ఎగ్గొట్టి తిరుగుతున్న బాలాజీ నాయక్ అనే వడ్డీ వ్యాపారిని వెదుకుతూ బాధితులు బుధవారం మిర్యాలగూడకు వచ్చారు. మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడలో ఉంటున్న అతని అన్న రవీందర్ నాయక్ ఇంటి వద్ద ఉన్నాడన్న అనుమానంతో తెలుసుకునేందుకు బాధితులు వందల మంది బుధవారం మిర్యాలగూడ పట్టణం ఈదులగూడకు రాగా ముందే సమాచారం ఉన్న పోలీసులు ఎలాంటి అవాంచనీయ సంఘటన జరగకుండా వారిని అక్కడ నుండి పంపించారు. బాలాజీ నాయక్ కోర్టుకు పోయి ఐపి పెట్టి 300 మందికి డబ్బులు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్న బాలాజీ నాయక్ ఇంటికీ పెద్ద ఎత్తున బాధితులు తరలివచ్చి బాలాజీ నాయక్ ఇంటిపై దాడి చేసిన విషయం అందరికి తెలిసిందే. మళ్లీ ఇక్కడ అలాంటి సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు అప్రమత్తం అయ్యారు.

# పాపతో సహా తల్లి అదృశ్యం

### ఆచూకీ తెలిస్తే పోలీసులకు తెలియజేయండి



మిర్యాలగూడ అక్టోబర్ 8:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డుకాలనీలో ఉంటున్న లావురి వెన్నెల గృహిణి, తన పాపతో అదృశ్యమైనట్టు ఒన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎ.సైదిరెడ్డి బుధవారం తెలిపారు. ఆమె భర్త లావురి వినోద్ పని మీద బయట ఊరికి వెళ్ళగా, ఈ నెల 4న సుమారు ఉదయం 9 గంటల సమయంలో ఆమె తన ఒక సంవత్సరం వయసున్న పాప వివేకశ్రీని తీసుకుని ఇంటి నుండి బయటకు వెళ్ళి మళ్లీ తిరిగి రాలేదని ఈ విషయం ఆమె భర్త వినోద్ మిర్యాలగూడ ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ వారికి ఫిర్యాదు చేశారు. వారి బంధువుల ఇళ్లలో, చుట్టుపక్కల గ్రామాలలో వెతికి, తెలిసిన వారికి ఫోన్ చేసి విచారించినా కూడ ఎటువంటి ప్రయోజనం కానరాలేదన్నారు. మహిళ, పాప ఎవరికైనా కనబడితే వెంటనే 901455290, 9502152452 నెంబర్లను సంప్రదించవలసినదిగా కోరారు.

# పొన్నం ప్రభాకర్ వెంటనే క్షమాపణలు చెప్పాలి.

### పొన్నం మౌనం వహిస్తే అణగారిన వర్గాల ఐక్యతకు భంగం కలుగుతుంది.

### -ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి బోర్ర రవి మాదిగ



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08 : మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ని అవమానించేలా వ్యాఖ్యలు చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే క్షమాపణలు చెప్పాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా మాజీ అధికార ప్రతినిధి బాలాపూర్ మండల్ ఇన్చార్జ్ మండల బోర్ర రవి మాదిగ డిమాండ్ చేశారు.బీసీ సామాజిక వర్గానికి చెందిన పొన్నం ప్రభాకర్ మాదిగ సామాజిక వర్గానికి చెందిన కట్లూర్ లక్ష్మణ్ ఉద్దేశించి దున్నపోతు అనే మాటను ఉపయోగించి మాట్లడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.ఇలాంటి అహంపూరిత వ్యాఖ్యల వల్ల దళితులు , బలహీన వర్గాల మధ్య దూరం పెరుగుతుందని అన్నారు. ఈ విషయాన్ని అర్థం చేసుకొని జరిగిన తప్పును సరిసిద్దుకునే విధంగా వెంటనే పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని అన్నారు

# యువతకు బిల్‌గేట్స్ సక్సెస్ మంత్ర..

## 'ఏఐ టూల్స్ నేర్చుకుంటే భవిష్యత్తు మీదే'



మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కృత్రిమ మేధస్సు (%ూ×%) వేగవంతమైన పురోగతిపై ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ప్రపంచ శ్రామిక శక్తి, సమాజంపై %ూ×% లోతైన ప్రభావాలపై తన దృక్పథాన్ని ఇటీవల పంచుకున్నారు. ఉత్పాదకతను గణనీయంగా పెంచగల శక్తివంతమైన శక్తిగా -ఆధారిత ఆటోమేషన్‌ను గేట్స్ సూచించారు. ఇది మరింత అర్థవంతమైన, సృజనాత్మక పని తీరుపై దృష్టి పెట్టడానికి వీలు కల్పిస్తుందని అన్నారు. అయితే ఈ పరివర్తన వేగం గురించి కూడా ఆయన హెచ్చరిస్తున్నారు. ఇది సమాజం ప్రస్తుత సామర్థ్యాన్ని అధిగమించగలదు. ఇది అధికంగా ఉద్యోగ తొలగింపులకు, ఆర్థిక సవాళ్లకు కారణమవుతుందని హెచ్చరిస్తున్నారు.. ప్రపంచ వ్యాప్తంగా కృత్రిమ మేధస్సు ఉద్యోగాలు ఊడిపోతాయనే భయం ప్రతి ఒక్కరినీ వేదిస్తుంది. ఇప్పటికే పలు దిగ్గజ కంపెనీల్లో వరుస లేఆఫ్‌లు కలవరపెడుతున్నాయి. అయితే ఏఐతో కొత్త ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయని పలువురు నిపుణులు ఇప్పటికే ఎన్నోసార్లు చెప్పారు. దీనిపై మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ కూడా పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఏఐ ఆటోమేషన్‌తో సానుకూలత సాధ్యమేనని, పనిని మరింత నైపుణ్యంతో చేయడానికి ఉపకరిస్తుందని అంటున్నారు. అయితే ఈ మార్పు వేగంగా సంభవిస్తుందని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ఏఐ కారణంగా మునుముందు రోజుల్లో వైట్-కాలర్ ఉద్యోగాలు నిరుపయోగంగా మారతాయని, ఇది బ్లూ-కాలర్ ఉద్యోగాలపై కూడా ప్రభావం చూపుతుందని అన్నారు. మరోవైపు 2023 నాటికి దాదాపు 50 శాతం వైట్ కాలర్, ఎంట్రీ లెవల్ ఉద్యోగాలు కనుమరుగవుతాయని ఇప్పటికే ఆంత్రోపిక్ డారియో అమోడీ హెచ్చరించిన





# అన్ని వేళ్లు నావైపే.. తప్పంతా నాదేనట!: మలైకా అరోరా

బాలీవుడ్ నటి మలైకా అరోరా ప్రేమలో ఓడిపోతూనే ఉంది. మలైకా.. 1998లో నటుడు అర్బాజ్ ఖాన్‌ను పెళ్లాడింది. వీరికి 2002లో కుమారుడు అర్హాన్ ఖాన్ జన్మించాడు. మొదట్లో బాగానే ఉన్న దంపతులు తర్వాత దూరంగా ఉండటం మొదలుపెట్టారు. 2017లో విడాకులు తీసుకున్నారు. అయితే పిల్లాడి బాధ్యతను మాత్రం ఇద్దరూ తీసుకున్నారు. అనంతరం మలైకా.. నటుడు అర్జున్ కపూర్‌తో ప్రేమలో పడింది.

**దంపతులుగా విడిపోయినా..**

ఏళ్ల తరబడి రిలేషన్‌లో ఉన్న వీరు పెళ్లి చేసుకోవడమే ఆలస్యం అని అంతా అనుకున్నారు. అంతలోనే ఈ ప్రేమప్రయాణానికి ఫుల్‌స్టాప్ చెప్తూ బ్రేకప్ చెప్పుకున్నారు. తాజాగా మలైకా కో పెరెంటింగ్ గురించి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. మేమిద్దరం భార్యాభర్తలుగా విడిపోయినా పిల్లాడి కోసం తల్లిదండ్రులుగా నిలబడ్డాం. ఇప్పుడు వాడికి 22 ఏళ్లు. తల్లి దగ్గర ఏం మాట్లాడాలి? తండ్రి దగ్గర ఎలా ఉండాలి? అనేది బాగా తెలుసు.

**కోరుకున్నవన్నీ జరగవు**

కాబట్టి ఇప్పుడు పరిస్థితులు అంత జటిలంగా లేవు. ఎవరి హద్దుల్లో వాళ్లం ఉన్నాం. విడాకుల వల్ల నా కొడుకు ఎఫెక్ట్ అవకూడదనుకున్నాను. అందుకే ఇద్దరం బాధ్యతలు తీసుకున్నాం. కానీ విడాకులు ప్రకటించగానే చాలామంది ఇలా చేస్తావా? ఇలా ఉండకూడదు అంటూ నాకు నీతులు చెప్పారు. నేనేమంటానంటే కొన్నిసార్లు బంధాలనేవి జటిలంగా ఉంటాయి. నా వివాహబంధం కొనసాగాలనే కోరుకున్నాను. కానీ, అది జరగలేదు. దానికి నేనేం చేయగలను?

**అమ్మ కష్టాలు**

అలా అని నేను ప్రేమపై విశ్వాసాన్ని కోల్పోయానని కాదు. ఏదో ఘోర తప్పిదం చేశాననీ కాదు. అందరూ తప్పంతా నాదే అన్నట్లు నావైపే వేలు చూపించారు. సెల్ఫిష్‌గా ఆలోచించానన్నారు. మీకలా అనిపించుండొచ్చు. కానీ, నేను ఆనందంగా ఉండాలనుకున్నాను. అందుకే ఆ బంధం నుంచి బయటకు వచ్చేశాను. ఇప్పుడు సంతోషంగా ఉన్నాను. ఇకపోతే నేను మధ్యతరగతి కుటుంబంలో పుట్టి పెరిగాను. అమ్మ రోజంతా పని చేస్తూ బిజీగా ఉండేది. మాకోసం అహర్నిశలు శ్రమించింది. తన దగ్గరున్న వస్తువులమ్మేసి మరీ స్కూల్ ఫీజు కట్టేది.

**డబ్బు విలువ బాగా తెలుసు**

అప్పుడు చెల్లిని నేనే చూసుకునేదాన్ని. కుటుంబం కోసం 17 ఏళ్లకే పని చేయడం మొదలుపెట్టాను. డబ్బు సంపాదించడమే నా లక్ష్యం. ఫ్రెండ్స్‌తో పార్టీలంటూ బయటకు వెళ్లేదాన్ని కాదు. ఇప్పటికీ డబ్బు విషయంలో నేనలాగే ఉంటాను. ప్రతి ఖర్చు పుస్తకంలో రాసుకుంటాను. మరీ ఖరీదైనవాటిని కొనుగోలు చేయడానికి ఇష్టపడను అని చెప్పుకొచ్చింది. కాగా 'చయ్య చయ్య' పాటతో ఫేమస్ అయిన మలైకా.. రాత్రైనా నాకు ఓకే (అతిథి), కెవ్వు కేక (గబ్బర్ సింగ్) పాటలతో టాలీవుడ్‌కు దగ్గరైంది.



# మీనాక్షి ఇంట్రెస్టింగ్ కామెంట్.. ఉదయం ముద్దు పెట్టుకున్నట్టు, రాత్రి అక్కడ ఉన్నట్టు అనిపించింది..

టాలీవుడ్‌లో స్టార్‌డమ్‌ను సొంతం చేసుకున్న కథానాయికల్లో మీనాక్షి చౌదరీ పేరు ముందు వరుసలో ఉంది. అతి తక్కువ కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీ దక్షిణాది ఇండస్ట్రీలలో 'లక్కీ ఛార్మ్'గా మారిపోయింది. ఇండస్ట్రీలో అడుగుపెట్టి ఐదేళ్లే అయినా, మీనాక్షీ చౌదరీ పేరు ఇప్పుడు టాప్ హీరోయిన్‌ల సరసన వినిపిస్తోంది. మొదట అక్కినేని సుశాంత్‌తో చేసిన 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' సినిమాతో తెరంగేట్రం చేసింది. ఆ తర్వాత రవితేజతో కలిసి 'ఖిలాడీ' లో నటించింది. ఈ రెండు సినిమాలు కమర్షియల్‌గా ఫలించకపోయినా, ఆమె నటనకు మాత్రం మంచి గుర్తింపు వచ్చింది.అయితే ఆ తర్వాత చేసిన సినిమాలు ఆమెను అగ్రనాయికల సరసన నిలబెట్టాయి.



# ఇంటిల్లిపాదీ చూసేలా.. సుందరకాండ

ఇంటిల్లిపాదీ కలిసి వినోదాన్ని ఆస్వాదించేలా రూపొందిన స్వచ్ఛమైన కుటుంబ కథా చిత్రమే మా 'సుందరకాండ' అన్నారు నారా రోహిత్. ఆయన కథానాయకుడిగా కొత్త దర్శకుడు వెంకటేశ్ నిమ్మలపూడి తెరకెక్కించిన చిత్రమిది. శ్రీదేవి విజయ్‌కుమార్, వృతి వాఘాని కథానాయికలు. సంతోశ్ చిన్నపొళ్ల, గౌతమ్ రెడ్డి, రాకేశ్ మహంకాళి నిర్మిస్తున్నారు. ఈ నెల 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా చిత్రబృందం శనివారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. కథానాయకుడు మాట్లాడుతూ "నాకూ, మా బృందానికి ఓ మంచి జ్ఞాపకం ఈ సినిమా. చాలా కొత్తగా ఉంటుంది. ట్రైలర్‌కీ, పాటలకీ మంచి స్పందన లభిస్తోంది. ఈ సినిమా మొదలైనప్పుడు ఎంత సంతోషంగా ఉన్నామో, ఇప్పుడూ అంతే సంతోషంగా ఉన్నాం. ఓ మంచి చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం" అన్నారు. రొమాంటిక్ కామెడీ కథల్లో ఓ కొత్త కోణాన్ని ఆవిష్కరించే చిత్రమిదని, ఇందులో నారా రోహిత్‌ని తప్ప మరొకరిని ఊహించుకోలేం అన్నారు వీకే నరేశ్. ఈ కార్యక్రమంలో వాసుకితోపాటు ఇతర చిత్రబృందం పాల్గొంది.

# లగ్జరీ ఇంటిని కొన్న కృతిసనన్..

ఆదిపురుష్ మూవీతో టాలీవుడ్‌లో అభిమానులను సంపాదించుకున్న బ్యూటీ కృతి సనన్. ప్రస్తుతం బాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉంది. అంతేకాకుండా కోలీవుడ్ స్టార్ ధనుశ్‌తో కలిసి తేరే ఇష్క్ మే చిత్రంలో కనిపించనుంది. ఈ చిత్రం నవంబర్ 28న రిలీజ్ కానుంది. ఆ తర్వాత బాలీవుడ్ మూవీ కాక్‌టెయిల్-2లోనూ నటిస్తోంది. సినిమాలతో పాటు వ్యాపార రంగంలోనూ కృతి రాణిస్తోంది. 2023లో తన సొంత బ్యూటీ బ్రాండ్ హైఫన్ ప్రారంభించింది. స్కిన్ కేర్‌కు సంబంధించిన వ్యాపారంలో దూసుకెళ్తోంది. నటనతో పాటు 2022లోనే వ్యాయామ కార్యక్రమాలు, శిక్షణ, వెల్‌నెస్ కంటెంట్‌ను అందించే ఫిట్‌నెస్ బ్రాండ్ ది ట్రైబ్‌ను స్థాపించింది. అయితే తాజాగా ఈ ముద్దుగుమ్మ ఓ ఖరీదైన ఇంటిని కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ముంబయిలోని బాంద్రా వెస్ట్‌లోని పాలి హిల్ ప్రాంతంలో డ్యూప్లెక్స్ పెంట్‌హౌస్‌ను కొనేసింది బాలీవుడ్ భామ. ఈ లగ్జరీ ఫ్లాట్ కోసం రూ.84.16 కోట్లకు పైగా చెల్లించినట్లు సమాచారం.



# అలా అడిగితే పొగరంటారు: అనుపమ పరమేశ్వరన్



'పరదా' సినిమాతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి అనుపమ పరమేశ్వరన్ ఆమె ప్రధానపాత్రలో ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ అనుపమ తన కెరీర్‌కు సంబంధించిన విషయాలను పంచుకుంటున్నారు. తాజాగా ఆమె మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఇప్పుడు తాను ఎంతో మారినట్లు చెప్పారు. "ఇండస్ట్రీలో కొనసాగడం చాలా కష్టం. ఒక్కోసారి హీరోయిన్స్ అడిగే చిన్న చిన్న విషయాలను కూడా చిత్రబృందం సీరియస్‌గా తీసుకుంటుంది. గతంలో ఇలాంటి సంఘటనలు చాలా ఎదుర్కొన్నాను. వాళ్లకు నచ్చని విషయాలు చెబితే వెంటనే పొగరు అని అంటారు. చిత్రీకరణ అనుకున్న సమయానికి ఎందుకు ప్రారంభించలేదని అడిగితే యాటిట్యూడ్ ఉందని అంటారు.